క్లుప్తంగా

గురుకుల పాఠశాలలో తనిఖీ



భోజనం చేస్తున్న అధికారులు

బోనకల్: మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సోమవారం ఏఎంఓ రవికుమార్, తహసీల్దార్ పున్నం చందర్, ఎంఈఓ దామల పుల్లయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, రికార్డులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

దరఖాస్తులు పరిశీలించండి



మాట్లాడుతున్న కమిషనర్ నర్సింహ

సత్తుపల్లిటౌన్: మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పునఃపరిశీలన చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. సొంతస్థలం ఉండి ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను పరిశీలించాలన్నారు. కార్యకరమంలో మేనేజర్ మైసా శ్రీనివాసరావు, ఆర్‌ఐ లోకేష్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐకేపీ టీస్టాల్ ప్రారంభం

ఎర్రుపాలెం: మండలపరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్‌ను ఎంపీడీఓ బి.సురేందర్, ఐకేపీ ఏపీఎం హరినారాయణ, ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణశ్రీ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళీమోహన్‌రావు, సీసీలు రమాదేవి, శాంతకుమారి, కృష్ణారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

మధిర: ఆయుష్ శాఖలో 20 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న కాంపౌండర్లను రెగ్యులరైజ్ చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయుష్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల రాంబాబు కోరారు. సోమవారం మధిరలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత నెల మార్చి 28న విడుదల చేసిన 65జీవోని సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఆయుష్ ఉద్యోగులకు ఈ జీవో గుదిబండగా మారిందన్నారు. దీనిపై మరోసారి పరిశీలన చేయాలని, 4వ తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.

అన్నప్రసాద వితరణ

కారేపల్లి: మండలంలోని సామ్యతండాలో కొలువు తీరిన శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీరామ నవమి వేడుకలు రెండు రోజులు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు.. రెండో రోజు ఆలయ ప్రాంగణంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధరావత్ కల్యాణ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్‌ఐ అయ్యప్పరెడ్డి చిత్రపటానికి నివాళి

ఎర్రుపాలెం: మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్‌ఐ శీలం అయ్యప్పరెడ్డి ఇటీవల మృతి చెందాడు. సోమవారం కుటుంబసభ్యులు దశదిన కర్మను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎన్ఆర్‌ఐ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు అయ్యప్పరెడ్డి చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పూర్ణచంద్రారెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు తదితరులున్నారు.

గ్రామంతో బంధం విడదీయలేనిది

బోనకల్: తెలంగాణ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన సాయుధ రైతాంగ పోరాటం నుంచి నేటి వరకు సీపీఐకి బ్రాహ్మణపల్లి గ్రామానికి విడదీయరాని బంధం ఉందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మడుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, మండల కార్యదర్శి ఆనందరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

పెనుబల్లి: రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. పెనుబల్లి మండలం లంకాసాగర్ ప్రాజెక్టును సోమవారం పరిశీలించిన ఆయన రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ల ద్వారా శుభ్రం చేసి, తాలు లేకుండా తీసుకొస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. మిల్లర్లు అర కేజీ తరుగు తీసినా చర్యలు తప్పవన్నారు. కాగా, లంకాసాగర్‌లో భూసమస్యలు, లంకాసాగర్ ప్రాజెక్టులో పూడికతీత, బ్రిడ్జి మరమ్మతులు, బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి, మిషన్ భగీరథ ట్యాంక్ ద్వారా నీటి సరఫరాలో ఇక్కట్లను స్థానికులు విన్నవించగా స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించాలని ఆర్డీఓ రాజేందర్ గౌడ్, తహసీల్దార్ గంటా ప్రతాప్‌ను ఆదేశించారు. ఎంపీడీఓ అన్నపూర్ణ, ఎంపీఈఓ ఉపేంద్రయ్య, రాజబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



లంకాసాగర్ ప్రాజెక్టు వద్ద రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సాధారణ ప్రసవాల సంఖ్య పెరగాలి..

పెనుబల్లి: ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పెనుబల్లి మండలం లంకాసాగర్ పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఆయన వైద్య సేవలపై ఆరాతీశారు. ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులోఉండాలని తెలిపారు. డాక్టర్ కిరణ్ కుమార్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి మహాపట్టాభిషేకం



స్వామివారికి పట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

చింతకాని: మండలంలోని నాగులవంచ శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముడికి మహా పట్టాభిషేకాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి చక్రాన్ని అలంకరించుట, చతుస్థానార్చన, నిత్యహోమాలు, బలిహరణ వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రేజర్లలో..



శ్రీరాముడికి పట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

సత్తుపల్లిరూరల్: మండలంలోని రేజర్ల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం శ్రీరాముడి పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. వెండితో తయారు చేసిన కిరీటం, పాదుకలు, రాజముద్రిక, రాజదండం వివిధ ఆభరణాలతో శ్రీరామచంద్ర ప్రభువుకి పట్టాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ప్రవచన కర్త శ్రీరామన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య, భక్తులు పాల్గొన్నారు.

తోటి వారికి సాయపడాలి



మాట్లాడుతున్న రోటరీక్లబ్ గవర్నర్ రాంప్రసాద్

కల్లూరురూరల్: ప్రతీ వ్యక్తి తోటివారికి సాయపడాలని రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్ అన్నారు. మండలంలోని చంద్రుపట్లకు చెందిన న్యాయవాది కాటంనేని రమేష్, యూకేలో ఉంటున్న ఎన్ఆర్‌ఐ కె.రవీంద్రలు రూ.లక్ష వితరణ చేయగా.. రోటరీక్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో బీజీఆర్ మైనింగ్ అండ్ ఇన్ఫ్రాసీఎస్ ఆర్ నిధుల నుంచి రూ. 3.50 లక్షల వ్యయంతో చంద్రుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంట శాల నిర్మాణం చేపట్టడంతో పాటు.. బీరువాలు, కుర్చీలు, ల్యాబ్‌టాప్ వితరణ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ నివేదిత, ఎస్సై హరిత, హెచ్‌ఎం శ్రీనివాస్, రవి, భద్రయ్య, పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు గ్రామ యువత చేయూత

కారేపల్లి: పోలంపల్లి గ్రామంలో నిరుపేద అనారోగ్య బాధిత కుటుంబాలకు యువత చేయూతనందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన వాంకుడోత్ లక్ష్మ (వృద్ధుడు)కి 50 కేజీల బియ్యం, ధరావత్ ఈరి (వృద్ధురాలు)కి 50కేజీల బియ్యంతో పాటు రూ.18 వేల నగదును అందించారు. కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ భద్రునాయక్, గ్రామ యువకులు వినోద్, సుక్రియా, అశోక్, వినాయక్, రాజ్‌కుమార్, నవీన్, వికాస్, బాబా, గణేష్, నవీన్, ఆకాష్, పండు, వంశీ, శంకర్, కిట్టు, దాసు, ధోనీ, హరినాథ్, గని, సుఖ్‌లాల్, బాలు, సంపత్, సర్వన్, మనోహర్, వీరన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కారేపల్లి: బియ్యం, నగదు అందిస్తున్న యువకులు

బీ ఫార్మసీ విద్యార్థికి రూ. 69 వేల ఆర్థిక సాయం



విద్యార్థికి చెక్కు అందిస్తున్న రామారావు

కల్లూరు: కల్లూరు పట్టణానికి చెందిన ఇందూరి దేవేందర్ సత్తుపల్లి మదర్ థెరిస్సా ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ చదువుతున్నాడు. తండ్రి ఇందూరి నాగాచారి ఇటీవల ప్రమాదవశాత్తు సాగర్ కాలువలో పడి మృతి చెందడంతో.. ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు.. ఫౌండేషన్ దాతల సాయంతో రూ.69 వేల సేకరించి చెక్కును సోమవారం విద్యార్థికి అందించారు.

అంగన్‌వాడీలో కంటి పరీక్షలు



విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు సోమవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మానిసిక వైద్య పరీక్షలు నిర్వహించి పిల్లల్లో ఏమైనా లోపాలుంటే తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్‌బీఎస్‌కె వైద్య నిపుణులు శిరీష మాట్లాడుతూ.. చిన్నతనంలోనే పిల్లల్లో ఏమైనా లోపాలుంటే వాటిని గుర్తించినట్‌లెతై త్వరగా నయం చేసుకొనే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆర్‌బీఎస్‌కె, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చేస్తున్న వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నేత్ర నిపుణులు రాజేశ్వర్, సూపర్‌వైజర్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యావతి, ఎఎన్ఎంలు విజయలక్ష్మి, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు కోటేశ్వరీ, మీనా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

వైరా: అక్రమ నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. సోమవారం వైరాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గిరిజన ట్రైకార్ రుణాలు తక్షణమే విడుదల చేయాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఛలో గిరిజన సంక్షేమ భవన్ ఎదుట ధర్నాకు తరలిపోతున్న గిరిజన సంఘం, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎంత అణగ దొక్కాలని ప్రయత్నిస్తే ఉద్యమం అంత ఎగిసి పడుతుందన్నారు.

ఖండించిన వారిలో సీపీఎం జిల్లా నాయకులు బొంతు రాంబాబు, సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు ఉన్నారు.

అక్రమ అరెస్ట్‌లతో..



పోలీస్‌స్టేషన్‌లో ఆర్టీసీ జేఏసీ నాయకులు

సత్తుపల్లిరూరల్: రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఆర్టీసీ ఉద్యోగుల బహిరంగ సభకు వెళ్లకుండా అరెస్ట్ చేశారని, కానీ ఉద్యమాలను ఆపలేరని జేఏసీ నాయకులు విమర్శించారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపోకు చెందిన పలువురు యూనియన్ నాయకులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

తల్లాడ: కార్మికుల సమస్యలపై పోరాడుతున్న టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభ వైరాలో ఈ నెల 13న నిర్వహిస్తున్నట్లు టీయూసీఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాసరావు అన్నారు. తల్లాడలో సోమవారం మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ.. వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు లాల్‌మియా, శ్రీను, నరేష్, రవి, రామారావు, రామక్రిష్ణ, రాఘవ, నరసింహారావు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, శివ, ఆనందరావు పాల్గొన్నారు.

'సీఆర్‌పీ'ల శిక్షణ ప్రారంభం



సీఆర్‌పీలకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

కల్లూరు: కల్లూరులోని ఐకేపీ కార్యాలయంలో సీఆర్‌పీలకు నిర్వహిస్తున్న ఐదురోజుల శిక్షణను కార్యక్రమంలో సోమవారం ప్రారంభించారు. 2025 ఏప్రిల్ నుంచి స్వయం సహాయక సంఘాల్లోని లావాదేవీలు, పుస్తకాల నిర్వాహణపైన తనిఖీలు నిర్వహించేందుకు 5రోజుల పాటు శిక్షణ జరుగనుంది. శిక్షకులుగా ప్రశాంత్ రెడ్డి, జనార్ధన్‌రెడ్డిలు శిక్షణ ఇస్తున్నారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీలు, 9 మండలాల నుంచి సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

కల్లూరు: కల్లూరు నూతన బస్టాండ్‌లో సోమవారం కల్లూరు పట్టణానికి చెందిన తన్మయిశ్రీ పుట్టిన రోజును పురస్కరించుకుని మామ కల్యాణ్ కిషోర్ (స్వాగత్‌రెస్టారెంట్) ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేశారు. అదే విధంగా కల్లూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పట్టపు వెంకటేశ్వరరావు జన్మదినం సందర్భంగా రెండో విడత మజ్జిగ పంపిణీ చేశారు. వీరికి ఆర్టీసీ టీమ్ సత్తుపల్లి తరుపేన పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీబీఓ కిన్నెర ఆనందరావు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఉపవాస దీక్ష ప్రార్థనలు



పూజలో పాల్గొన్న బిషప్ ప్రకాష్, ఫాదర్లు

ఎర్రుపాలెం: మండలంలోని వెంకటాపురం ఆర్‌సీఎం చర్చిలో సోమవారం ఉపవాస దీక్షలను విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ నారపోగు ఏసు ప్రారంభించారు. దీక్షా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం బిషప్ ఎస్.ప్రకాష్ విచ్చేసి సంఘస్తులను, దీక్షాపరులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, అప్యాయతలతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఫాదర్లు కొప్పుల శౌరి, విజయ్, సుగుణరావు, తదితరులున్నారు.

విచారణ చేపట్టాలి

తల్లాడ: మండలంలోని కేశ్వాపురంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై విచారణ చేపట్టాలని కోరుతూ.. సోమవారం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్.లాల్‌మియా ఆధ్వర్యంలో ప్రజావాణిలో తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. మండలంలోని కేశ్వాపురం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. 2021లో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్‌లను నిరుపేదలకు అందజేశారని. అట్టి ఇళ్లు నాలుగేళ్లకే కాలం చెల్లి కూలే దశకు చేరుకున్నాయన్నారు.

నేడు ఎంపీ పర్యటన

ఏన్కూరు: మండలంలోని మేడేపల్లిలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాంరెడ్డి మంగళవారం పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ తెలిపారు. పీఎంజీఎస్‌వై నిధులు క్రింద మేడేపల్లి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు.

వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో మేలు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం..



2కేరన్‌లో వైద్యులతో ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్: ప్రతిరోజు ఒక గంట అందరు శారీరక వ్యాయామం చేస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం సత్తుపల్లిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన నిర్వహించిన 2కే రన్‌లో ఆమె పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏసీపీ ఎ.రఘు, మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహా, ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు శివాజీ, రాజేష్, వైద్యులు కిరణ్‌కుమార్, స్రవంతి, శివకృష్ణ, మౌలాలీ, కృష్ణ, రమ్య, శ్రీహరి, హర్షిత్, సత్యప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ..

ఏన్కూరు: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రధాన సెంటర్ వరకు ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి రాములు, హెచ్‌ఎం సైదయ్య, ఉపాధ్యాయులు శ్రీరామ్‌మూర్తి, వర్థినియా, నాగశిరీష, దేవిప్రసాదు, శివ, కార్తీక్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో..

తల్లాడ: తల్లాడ పీహెచ్‌సీలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ఐ.రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించి.. వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, సిహెచ్‌ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, స్టాఫ్ నర్సు కళావతి, సునీత, కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

సన్నబియ్యం పథకం.. పేదలకు వరం



లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేస్తున్న నాయకులు

పెనుబల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకోసం తీసుకొచ్చిన సన్నబియ్యం పథకం ఎంతో చేయూతనిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజాదేవి, కాంగ్రెస్ నాయకుడు దయానంద్ తెలిపారు. కర్రలపాడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారుడు రాములు ఇంట్లో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, నాయకులు పి.వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, నరేంద్ర, కిషోర్, చిన్నస్వామి, నవజీవన్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

ముదిగొండ: మండలంలోని కట్టకూరు, మేడేపల్లి గ్రామాల్లోని సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ సునీత ఎలిజబెత్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఏఈఓ మౌనిక, సిబ్బంది, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

దళారులకు విక్రయించొద్దు..



తేమశాతాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

వైరారూరల్: రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ఏడీఏ తమ్మలపల్లి కరుణశ్రీ, ఏఓ మయాన్ మంజుఖాన్ సూచించారు. మండలంలోని దాచాపురం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రంలోని ధాన్యం రాశులు, తేమశాతాన్ని పరిశీలించారు. మండలంలో సుమారు 250 ఎకరాల్లో వరి కోతలు పూర్తి కాడంంతో 23 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కర్యాక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, గరికపాడు సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఏఈఓ సపవత్ సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

సత్తుపల్లిరూరల్: రైతుల వద్ద కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సత్తుపల్లి మడల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు కోరారు. సోమవారం సత్తుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులు గత వారం క్రితం సొసైటీల ఆధ్వార్యాన ఐకేపీ సెంటర్లను ప్రారంభించినప్పటికీ ధాన్యం కొనుగోలు చేయటంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.

సీతారామ కాల్వ భూసేకరణకు గ్రామసభలు

పెనుబల్లి: మండల పరిధిలోని ఏరుగట్ల, రామచంద్రాపురంల్లో సీతారామ ప్రాజెక్టు కాల్వ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై అధికారులు దృష్టిసారించారు. ఇందులో భాగంగా రెవెన్యూ అధికారులు సోమవారం గ్రామసభ నిర్వహించి, మూడు కిలోమీటర్ల కాల్వ తవ్వకంలో భూమి కోల్పోయే రైతులతో చర్చించారు. కాగా, రైతులకు మెరుగైన పరిహారం వచ్చేలా చూడాలని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ కోరారు. తహసీల్దార్ గంటా ప్రతాప్, కల్లూరు, సత్తుపల్లి మార్కెట్ల చైర్మన్లు భాగం నీరజా చౌదరి, దోమ ఆనందబాబు, నాయకులు రాజబోయిన కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోండి



గర్భిణీకి సీమంతం చేస్తున్న సీడీపీఓ కనకదుర్గ

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సీడీపీఓ కనకదుర్గ అన్నారు. పట్టణంలోని అయ్యగారిపేట-5 అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అదేవిధంగా అంగన్‌వాడీ టీచర్ అవ్వమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహాలక్ష్మి, కో-ఆర్డినేటర్ ప్రసాద్, శిరీష, అంగన్‌వాడీటీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగేశ్వరరావు, పద్మ, కాంప్లెక్స్ హెచ్‌ఎం యాకోబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ

మున్సిపల్ కమిషనర్‌కు..



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మధిర: పట్టణంలో పలుచోట్ల బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ.. సోమవారం పలువురు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల బాధ్యులు మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, కోమటిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. స్థానిక అంబేడ్కర్ సెంటర్, వైఎస్ఆర్ చౌరస్తా, కాంగ్రెస్ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పలు చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, రైల్వే ఓవర్ బ్రిడ్జ్, మెయిన్ రోడ్డు, రాయపట్నం సెంటర్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీడీఓకు..



ఎంపీడీఓ రమేష్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఏన్కూరు: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. జీపీ కార్మికులు ఎంపీడీఓ సకినాల రమేష్‌కు సోమవారం సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో గాంధీ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు ..

తల్లాడ: సొసైటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులకు గన్నీ సంచులు ఇవ్వాలని సోమవారం తల్లాడ ఎంపీడీఓకు బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు ఆపతి వెంకటరామారావు, బాలాజీ నాయక్, కృష్ణారావు, కిరణ్‌కుమార్, నరేష్, రాంబాబు, రామారావు, హనుమంతురావు పాల్గొన్నారు.